# యాక్ట్ ఫైబర్ నెట్‌గా రూపాంతరం చెందిన 'బీమ్'

**హైదరాబాద్, ఫిబ్రవరి16:** హైదరాబాద్‌లో అత్యధిక ప్రజాదరణతో మెజారీటి వాటాతో మార్కెట్ లీడర్‌గా ఉన్న బీమ్ ఫైబర్ ఇకపై యక్ట్ ఫైబర్ నెట్ కానుంది. అప్టికల్ ఫైబర్ అధారిత ఇంటర్నెట్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉంటూ, వైర్డ్ బ్రాండ్ బాండ్ విభాగంలో దేశానికి చెందిన నాలుగో ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌గాఉన్న అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ - యాక్ట్ సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలు అంశాలను వివరించింది. ఈసందర్భంగా యాక్ట్ గ్రూప్ సిఇఓ మల్లాది బాల మాట్లాడుతూ బీమ్ ఫైబర్ తన బ్రాండ్‌ను యాక్ట్ ఫైబర్‌నెట్‌గా మార్చుకోవటంతో తమ సంస్థకు సమగ్ర జాతీయ బ్రాండ్ ఏర్పడినట్లయ్యిందన్నారు. బీమ్ టెలికాం అనేది యాక్ట్‌కు చెందిన పూర్తి స్థాయి అనుబంధ సంస్థ కాగా, 2009లో యాక్ట్ దీనిని స్వాధీనం చేసుకుందన్నారు. వినియోగ దారులకు మరింత చేరువయ్యే క్రమంలో నమ్మశక్యం కాని రీతిలో 100 ఎంబీపీఎస్ ప్లాన్‌ను సైతం అవిష్కరిస్తున్నామన్నారు. 200జిబి రిటైల్ విభాగంలో తమ సంస్థ ఫ్లాగ్‌షిప్ ఉత్పాదనగా దీనిని ప్రవేశపెట్టిందన్నారు. 5,20,100 ఎంబీపీఎస్‌ల ఈ నూతన ప్లాన్ ఆరంభధర రూ.650 కాగా, ప్రస్తుతం 4,15 ఎంబీపీఎస్‌లలో ఉన్నవారు




ఏప్రిల్ 1 నుండి అటోమేటిక్‌గా 5,20 ఎంబీపీఎస్‌లకు ఆప్‌గ్రేడ్ అవుతారని మల్లాది బాల వివరించారు. మరోవైపు టారిఫ్‌లో ఎటువంటి మార్పు లేకుండానే ప్రస్తుత స్పీడ్ నుండి అధిక స్పీడ్‌కు, అధిక డేటా లిమిట్స్‌కు వినియోగదారులు మారే అవకాశాన్ని యాక్ట్ ఫైబర్ నెట్ కల్పించింది.